# స్టార్

— కె. వి ఆర్. శర్మ

మద్రాసు రైల్వేస్టేషన్ నుండి బయట పడేసరికి బ్రహ్మాండమయ్యింది చంద్రానికి ఒక్కసారి తనచుట్టూ వున్న ప్రపంచాన్ని తలియచూశాడు ఏదో తెలియని చిరునవ్వు పెదవులపై విరిసి మాయమైపోయింది తన ప్రక్కనుంచి ఇద్దరు భార్యా భర్తలు ఏదో చెప్పుకొం ఒకరినొకరు రాచుకుంటూ చంద్రాన్ని దాటిపోయారు, ఒక విధంగా చంద్రం వాళ్ళను చూసి అసూయపడ్డాడు ఎందుకంటే వాళ్ళు మాట్లాడుకొనే భాష (తమిళం) తనకు రాకపోయినందుకు ఆ భాష తనకూ వచ్చినట్లయితే వాళ్ళ సంతోషంలో తను కొంతపాలు పంచుకొనేవాడుకదా అని పక్క నేవున్న బస్సుస్టాండువద్ద బిచ్చగాడు పాటపాడుకుంటూ అడుక్కుంటున్నాడు. వాడు పాడే పాటలోని అర్థం తెలియకపోయినా ఆ పాడినపాట తీరు చంద్రం హృదయాన్ని స్పందింపజేసింది జేబులోనికి పోనిచ్చిన చేతికి ఐదుపైసల బిళ్ళ తగిలింది. వెంటనే తీసి బిచ్చగాడిచేతిలో వేసి ముందుకు దారితీశాడు చంద్రం.

ఫుట్ పాత్ మీద నడచుకుంటూ పోతున్న చంద్రం రాబోయే క్షణాలను మనసులో మననం చేసుకుంటూ మధ్య మధ్య భారంగా నిట్టూర్పులు విడుస్తున్నాడు చిన్నపుడు కళ్యాణితో కలసి చదువుకున్న రోజులు జ్ఞాపకమొస్తున్నాయి. కళ్యాణి చంద్రం ఒక మాష్టారువద్ద ట్యూషన్ చదివేవాళ్ళు. పైగా ఒకటే క్లాసు ఎంతటివాళ్ళనైనా ఇట్టే తన వాగ్ధాటితో ఓడించగల శక్తి, తన చిలిపిపనులతో ఎదుటివాళ్ళను ఏడిపించుతూ నవ్వించే కళ్యాణిపై ఒక ప్రత్యేకమైన అభిమానం ఏర్పడింది చంద్రానికి మొదట్లో ఆ అభిమానానికి అర్థం "ఇది" అని తెలియకపోయినప్పటికి క్రమంగా అది 'ప్రేమ' అని తెలుసుకుంటానికి ఎక్కువ కాలం పట్టలేదు.

అంటే తను కళ్యాణిని ప్రేమిస్తున్నాడన్నమాట మరి కళ్యాణి తనని ప్రేమిస్తుందా? లేదా? అన్న విషయాన్ని ఎలా తెలుసుకోవాలో మనసు తర్జనభర్జన పడుతున్న సమయంలో అలవాటు ప్రకారం కళ్యాణిని ఇంటిదాకా పంపించే ముందుదారిలో ఒక రోజు రాత్రిపూట.

చంద్రం నీతో ఒక విషయం మాట్లాడాలనివుంది ఏం అనుకోవుకదా, అన్నది కళ్యాణి క్రీగంట చంద్రాన్ని చూస్తూ.

తను అనుకునేటంత ముఖ్యవిషయం ఏమైవుంటుదబ్బా! అనుకుంటూ అడగండే........ఏం అనుకోను చెప్పు అన్నాడు కళ్యాణి కళ్ళల్లోకి సూటిగా చూస్తూ చంద్రం. నేనంటే...నీకేం అనిపిస్తుంది అమాయకంగా ప్రశ్నించింది కళ్యాణి అడపిల్లవనిపిస్తుంది... అంతకంటే ఇంకేం అనిపించటంలేదు. అంతకంటే అమాయకంగా జవాబు చెప్పిన చంద్రాన్ని చూసి కళ్యాణికి కొద్దిగా కోపం వచ్చి అది నువ్వు చెప్పఖర్లేదు. అందరికి తెలుసు...కానీ...నామీద ,. నీకేటువంటి అభిప్రాయముందో చెప్పు.

నిజం చెప్పమంటావా?

నిజమే చెప్పమనేది,

చెపితే నామీద కోపం రాదుకదా మళ్ళా అంటూ చిన్నగానవ్వాడు చంద్రం. నీమీద నాకేం కోపంరాదు. కావాలంటే నీమీదొట్టు అంటూ చంద్రం చేతిలో చేయివేసి మృదువుగా నొక్కింది కళ్యాణి

అనుకోని ఆ సంఘటనకు షాక్ తిన్న వాడిలా అయిపోయి మెల్లగా తేరుకొని నువ్వంటే నాకెంతో ఇష్టం... నేను... నిన్ను... మనసారా ప్రేమిస్తున్నాను కళ్యాణీఅన్నాడు తనచేతిలో వున్న కళ్యాణి పట్టుకొని ఎందుకంటే లాగి చెంపమీద కొడుతుందేమో అన్న భయంతో. కానీ చంద్రంఅనుకొన్నట్లు అటువంటిదేమీజరగలేదు. పైగా నేనెంతో అదృష్టవంతురాలిని అంటూ చంద్రాన్ని తన కౌగిలిలో ఉక్కిరి బిక్కిరి చేసింది నడిరోడ్డుమీదవున్నామన్న ధ్యాసయినాలేకుండా.

చేతిలోచెయ్యివేస్తేనే షాక్ తిన్న చంద్రం కళ్యాణి కౌగిలిలో ఎటువంటి అనుభూతిని లోనయ్యాడో వూహించుకోవల్సిందేమరి, ఎలాగయితే నేం కళ్యాణి, చంద్రంల ప్రణయం అలా మొదలయింది. ప్రేమంటే ఏమిటో నిర్వచనం తెలుసుకోకపోయినా ప్రేమలోనిమాధుర్యాన్ని, ఆనందాన్ని మొట్టమొదటిసారిగా కళ్యాణి నుండి పొందగలిగాడు. ప్రేమంటే ఇది అని అనుభవ

[తరువాయి 16వ పుటలో]

# స్టార్

(5వ పుట నుండి)

పూర్వకంగా తెలిపిన కళ్యాణి అంటే ప్రాణపదం. అనుకోకుండా కళ్యాణి వాళ్ళు మద్రాసు వెళ్ళిపోవడంతో మాయని గాయమైంది చంద్రానికి, మద్రాసు వెళ్ళిపోయేముందు ఎంత బాధపడిందో తన కిప్పటికీని గుర్తు. జీవితంలో పెళ్ళంటూ చేసుకుంటే నిన్నే అనిమాత్రం మర్చిపోవాకు చంద్రం. కళ్ళలోనుండి కన్నీళ్ళు జారుతూండగా అన్నమాటలు అప్పుడు కళ్యాణిముఖంలో తొంగిచూచిన భావాలు తను ఈ జన్మలో మరచిపోలేడు.

కళ్యాణి మద్రాసు వెళ్ళిపోయిన మూడు సంవత్సరాలకు తండ్రి చనిపోవటంతో చంద్రం తల్లితోపాటు మేనమామ వూరికి వెళ్ళిపోవలసి వచ్చింది

గతస్మృతుల మధ్యనే గమ్యాన్ని చేరుకున్నాడు చంద్రం. కళ్ళముందు మెదిలిన కళ్యాణి నిలయం రాజభవనంలావుంది. ఆవరణలో రకరకాల పూల చెట్లు, అందంగా ఎదిగిన క్రోటన్సు, ఆకాశాన్ని ముద్దు పెట్టుకుంటున్నాయా అన్నట్లున్న అశోకాచెట్లు- వాటి మధ్య ఆ భవనం చూసి అందులో అడుగుపెట్టే అర్హత తనకున్నదా? అని మనసులో ప్రశ్నించుకొని దీర్ఘంగా నిట్టూర్పు విడిచి గేటుమీద చేయివేయబోతున్న సమయంలో 'కౌన్ హైఅప్' అంటున్న పిలుపుతో వులికిపడి పక్కకు తిరిగి ఎదురుగా స్టూలుమీద కూర్చున్న గూర్ఖాను చూశాడు కాగితంమీద ఏదో వ్రాసి గూర్ఖాచేతికి అందించాడు చంద్రం. కొద్దిసేపట్లోనే తిరిగివచ్చి ఆయియే సాబ్ అంటూ లోనికి దారి తీశాడు గూర్ఖా. గెస్టురూంలోనికి తీసికొనివెళ్ళి ఆప్ యహా బైఠియే అంటూ చెప్పి గూర్ఖావాడు వెళ్ళిపోయాడు.

గది మధ్యలో పెద్ద టేబులు, దాని కిరుప్రక్కలా రెండు పెద్ద సోఫాసెట్లు వున్నాయి. టేబులుమీద వారపత్రికలు, దినపత్రికలు పడివున్నాయి. ఎదురుగా అద్దాలబీరువాలో అందంగా అమర్చబడిన రకరకాల బొమ్మలు ఎంతో కర్షణీయంగా వున్నాయి వాకిలికి ఎదురుగా చాచా నెహ్రూ, శాస్త్రీజీల చిత్రాలమధ్య బోసినవ్వుల గాంధీతాత పటాన్ని చూస్తుంటే ఒకవిధమైన దేశభక్తి భావం చంద్రం మనసులో మెదిలింది ఆనాడు వాళ్ళు తమ జీవితాలను నిస్వార్థంగా దేశసేవకోసం అర్పితం చేయబట్టే ఈనాడు మనం ఈ కాస్త స్వేచ్ఛావాయువును పీల్చగలుగుతున్నామనుకున్నాడు చంద్రం. సోఫాలో కూర్చున్నాడన్న మాటేగాని మనసులోని ఆలోచనలు కళ్యాణిచుట్టూపరిభ్రమిస్తున్నాయి. కళ్యాణి తనని గుర్తుపట్టి కూడా తెలియనట్లు ప్రవర్తిస్తుందా? లేక తనను ప్రేమతో ఆదరిస్తుందా? అని మదనపడ్డాడు కారణం కళ్యాణి ఇప్పుడు ఒక పెద్దస్టార్ కళ్యాణి లేని సినిమాలు ఈమధ్య దశాబ్దకాలంలో రాలేదంటే ఆశ్చర్యపోవనవసరంలేదు అటు తమిళనాడులోను, ఇటు ఆంధ్రలోను ఎవరి నోట విన్నా కళ్యాణి నటన గురించే అలాంటి కళ్యాణి ఇప్పుడు కొన్ని కోట్లకు అధిపతి. ఇక తన జీవనప్రమాణం కళ్యాణి కారు డ్రైవరు జీవన ప్రమాణం కన్న హీనం.

ఇంతలో ఏదో అలికిడి కావటంతో చంద్రం ఆలోచనలు తెగిపోయినాయి. కళ్ళు ఆశ్చర్యంగా విచ్చుకున్నాయి. సజీవ శిల్పంలాంటి సుందరి ఎదురుగా వచ్చి నిల్చింది

'మీ...మీరు.' అన్నాడు చంద్రం మాట తడబడుతూ.

'క...కళ్యాణి...' అన్నదికళ్యాణి పెదవులపై చిరునవ్వు చిందిస్తూ.

'నన్ను గుర్తుపట్టలేదా కళ్యాణీ' అన్నాడు చంద్రం. క్షణం వృధా కానివ్వకుండా కళ్యాణి విస్తుపోయింది అగంతకుని చొరవకు చంద్రమే మళ్ళీ కల్పించుకొని

'ఇరవై సంవత్సరాల క్రితం నువ్వు నేను కలిసి చదువుకున్నాం. ఇంకా నన్ను గుర్తుపట్టలేదా కళ్యాణి! నేను చంద్రాన్ని' అన్నాడు కళ్యాణి కళ్ళల్లోకి ఆశగా చూస్తూ తను ప్రాణప్రదంగా ప్రేమించిన చంద్రాన్ని గుర్తుపట్టనందుకు నొచ్చుకొని, క్షమాపణ వేడుకుంటూ చంద్రం పక్కనే సోఫాలో కూర్చుంది కళ్యాణి మాటలసందర్భంలో చిన్నప్పటి (తమ) విషయాలు తనకంటే కళ్యాణే ఎక్కువగా జ్ఞాపకం వుంచుకున్నందుకు ఆశ్చర్యపోయాడు చంద్రం.

'పెళ్ళయిందా? ఎంతమంది పిల్లలు ఉత్కంఠగా అడిగింది కళ్యాణి.

నాసంగతి తెలిపేముందు నీ గురించి తెలుసుకోవాలని కుతూహలంగా వుంది, మరి నీకెంతమంది పిల్లలు?' అన్నాడు చంద్రం ముసి ముసిగా నవ్వుతూ

కళ్యాణి బిగ్గరగా నవ్వేసింది అలా ఎందుకు నవ్వుతుందో అర్థంగాక క్వశ్చన్ మార్కు ముఖం పెట్టాడు చంద్రం.

ఇంత పెద్ద స్టార్ చరిత్ర నీకు తెలియనందుకు నవ్వక ఏంచెయ్యమంటావు

అంటే!

నేను ఇంతవరకు పెళ్ళిచేసుకోలేదు. ఇరవై ఏండ్ల క్రితం నేను నీకొక మాట ఇచ్చాను గుర్తుందా? అన్నది కళ్యాణి,

లేదు అన్నాడు చంద్రం దృఢంగా. నిజంగానే జ్ఞాపకం లేనట్లు.

(తరువాయి 24వ పుట)

## స్టార్

(16వ పుట నుండి)

జీవితంలో పెళ్ళంటూ చేసుకుంటే నిన్నే అనిమాత్రం మర్చిపోవాకు చంద్రం అని మాటిచ్చాను. ఆవిషయాన్ని నీవు మర్చిపోయినందుకు నాకెంత బాధగావుందో తెలుసా? అంటున్నప్పుడు కళ్యాణి గొంతు జీరబోయింది,

లేదు కళ్యాణి. నీతో వూరకే అబద్ధం చెప్పాను. ఎన్నటికీ నేను జీవితంలో మరిచిపోలేనివి ఆమాటలే! అన్నాడు చంద్రం తన్మయత్వంతో.

మరెందుకు నాతో ముందు అలా చెప్పావు? అని నిష్ఠూరంగా అడిగిన కళ్యాణికి ఏంచెప్పాలో తోచని చంద్రానికి మౌనమే శరణ్యమైంది. తను చేసిన అంచనాలకు పూర్తిగా భిన్నంగా ప్రవర్తిస్తున్న కళ్యాణిని చూస్తుంటే లోకంలో ఇటువంటి వ్యక్తులు ఎక్కడయినా వుంటారా? అని సందేహం కలిగింది చంద్రానికి. ఆరాత్రి కళ్యాణే స్వయంగా వంటచేసి వద్దన్నకొద్దీ కొసరి కొసరి మరీ తినిపించింది దగ్గరవుండి.

ఇద్దరికి పక్కలు తన బెడ్‌రూంలోనే ఏర్పాటు చేసింది కళ్యాణి. పడుకున్నారన్నమాటేగాని పరిపరివిధాల ఆలోచనలు ఇద్దరి మనసుల్లో అవ్యక్తమైనసుడిగుండాలను సృష్టించాయి,

* * *

తెల్లవారింది అలవాటు ప్రకారం చంద్రం ఐదుగంటలకల్లా లేచి కళ్యాణి ఎప్పుడు లేస్తుందా అని ఎదురు చూడసాగాడు. సాధారణంగా సినిమా స్టార్లకి రాత్రింబగళ్ళ వ్యత్యాసముండదని విన్నాడు. ప్రశాంతించి నిద్రాభంగం చేస్తే కళ్యాణి తనను అనాగరికుడిగా భావించవచ్చు తనముఖంలోకి వాడిగా చూస్తే ఎలా తట్టుకోగలడు! ఎలా తన అల్పత్వాన్ని కప్పిపుచ్చుకోగలడు? ఏమైనా కళ్యాణి లేచేవరకు లేచివుండటమే శ్రేయస్కరమనుకున్నాడు చంద్రం. గంటలు గడిచిపోతున్నాయి బయట రోడ్లన్నీ వాహనాల రాకపోకలతోను, జనసమర్ధంతోను కోలాహలంగా వుంది. గడియారంవంక చూసుకుంటే తొమ్మిది కావస్తుంది. ఈపాటికి తను ఆఫీసుకుపోయే తొందర్లో చిందులు తొక్కుతుంటాడు. అలాంటిది పండ్లయినా తోముకోకుండా పొచికంపుకొడుతూ పక్కమీదనే జపంచేస్తూ వుండటం తన జీవిత క్రమానికి విరుద్ధంగావుంది, ఇంకొక గంటలో తను వెళ్ళిపోవాలి, కళ్యాణిలేవకుండా వెళ్ళడానికి వీలు లేదు. వెళ్ళకపోతే మరొకరోజు సెలవు దండగ, ఏంచేయాలో తోచక పద్మాసనం వేసి పక్కమీద కూర్చున్నాడు చంద్రం, కళ్యాణి కొద్దిగా కదిలింది, కదుల్తూనే వళ్ళువిరుచుకొంది, ఆ విరుచుకోవడంలో కళ్యాణి శరీరంలోని వంపుల సొంపులు చంద్రాన్ని కవ్వించి కలవరపెట్టాయి. ఇహ లేస్తుంలే అని ఆశపడ్డాడు చంద్రం, కాని కళ్యాణి ఆ వొంపుల్ని పరుపులో వెచ్చగా దాచుకొంటూ మత్తుగా మూలిగింది, చంద్రం ఆశని తృటిలో తుంచివేస్తు, చంద్రం వాచి చూసుకున్నాడు, తను పోవలసిన టైముకు అర్ధగంట మించిపోయింది, ఉసూరుమంటూ పక్కమీదనుంచి లేచాడు, మెల్లగా కళ్యాణి మంచంవైపు నడిచాడు, నిశ్శబ్దం భంగమైనట్లుగా కళ్యాణి బరువుగా కళ్ళుతెరిచింది, చంద్రం ఇదే అదననుకొని—

నేను వెళిపోతున్నాను కళ్యాణి, సెలవుకూడ లేదు, జీవితంలో ఒక్కసారైనా మళీ నిన్ను చూడాలన్న కోరిక తీరిపోయింది, ఇక వెళతా అన్నాడు చంద్రం మరికొంచెం దగ్గరకు జరిగి,

అందుబాటులోవున్న చంద్రం చేతిని పట్టుకొని గట్టిగా లాగి తన పక్కమీద కూర్చోబెట్టుకొంది కళ్యాణి మౌనంగా

కళ్యాణి ప్రవర్తన చంద్రానికి వింతగాను ఒకింత భ్రాంతిగాను తోచింది, కిక్కురుమనకుండా కూర్చున్నాడు.

ఇప్పుడు చెప్పు నీకు పిల్లలు ఎంతమందో? అంది కళ్యాణి తన రెండుచేతులతో చంద్రం మెడని చుట్టేస్తు.

ఇద్దరు! అన్నాడు పేలవంగా నవ్వుతూ చంద్రం

బలంగా చుట్టుకొన్న కళ్యాణి చేతులు విసురుగా విడిపోయినయి కళ్ళు బరువుగా వాలిపోయాయి,

కానీ ప్రస్తుతం నేను బ్రహ్మచారిని కళ్యాణి చంద్రం స్వరంగాద్గదికమైంది

అంటే ప్రశ్నార్థకంగా చంద్రంకళ్ళలోకి చూసింది కళ్యాణి రెప్పల్ని చురుక్కున విప్పుతూ.

నా భార్య చనిపోయింది! అన్నాడు చంద్రం తల వంచుకొని.

ఐతే ఇపుడు నన్ను స్వీకరించటానికి అభ్యంతరం లేదనుకుంటాను అంటూ.

ఈసారి చంద్రాన్ని మరింతబలమైన తన బాహుబంధనంలో సలిపి వేసింది కళ్యాణి.

కలలోకూడా కళ్యాణి ఇలాంటి కోరిక కోరుతుందా! అని వూహించని చంద్రం ఓక్షణం ఆశ్చర్యపోయి చివరకు లేదు అని అంతరంగంలో కళ్యాణి పైగల నిర్మలమైన ప్రేమను వ్యక్తపరచాడు చంద్రం.

—o—